RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 64 | పేజీలు : 4 | శనివారం 5 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



## ఢిల్లీని ముంచెత్తిన భారీ వర్షం..

- వాతావరణ శాఖ నుంచి రెడ్ అలర్ట్ జారీ
- లోతట్టు ప్రాంతాలు జలమయం, విమాన సేవలకు అంతరాయం
- ప్రయాణికులు ముందుగానే విమాన వివరాలు చూసుకోవాలని సూచన

## ఉద్యోగులకు చంద్రబాబు తీపి కబురు



- ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 12వ పీఆర్సీకి గ్రీన్ సిగ్నల్
- ఉద్యోగ సంఘాలతో సీఎం చంద్రబాబు సమావేశం
- పలు కీలక డిమాండ్లకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం
- 12వ పీఆర్సీ ఏర్పాటుకు, రెండు డీఏల విడుదలకు అంగీకారం
- సరెండర్ లీవులు, అదనపు పెన్షన్ క్వాంటంపై కీలక నిర్ణయాలు
- ప్రభుత్వంపై ఏటా రూ. 2880 కోట్ల అదనపు భారం

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభవార్త అందించారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగమని, వారికి అన్ని విధాలా అండగా నిలుస్తామని స్పష్టం చేసిన ఆయన, వారి దీర్ఘకాలిక డిమాండ్లపై సానుకూలంగా స్పందించారు. శనివారం వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశమైన సీఎం, పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నిర్ణయాల ద్వారా ప్రభుత్వంపై ఏటా రూ.2,880 కోట్ల అదనపు భారం పడనుందని సీఎం కార్యాలయం వెల్లడించింది.

ఉద్యోగ సంఘాల నేతలతో జరిగిన చర్చల అనంతరం ప్రభుత్వం తీసుకున్న ముఖ్య నిర్ణయాలు ఇవే:

12వ పీఆర్సీ : ఉద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 12వ వేతన సవరణ సంఘం (పీఆర్సీ) నియామకానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం తెలిపారు.

డీఏల చెల్లింపు: 2024 జూలై 1, 2025 జనవరి 1 తేదీలకు చెందిన రెండు కరువు భత్యం (డీఏ) బకాయిలను 2026 అక్టోబర్ 1 నుంచి చెల్లించాలని నిర్ణయించారు.

సరెండర్ లీవులు: 2022 సంవత్సరానికి - మిగతా3లో



## స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తాం

- మేం సిద్ధం.. స్థానిక పోరు నుంచి చంద్రబాబులా పారిపోం
- ఎన్నికల్లో పోటీ చేయడానికి కూటమి పార్టీలు వణుకుతున్నాయని ఎద్దేవా
- ఎన్నికల నుంచి తప్పించుకునేందుకు దిగజారుడు యత్నాలు చేస్తున్నారని విమర్శ

**అమరావతి**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో వైసీపీ కచ్చితంగా పోటీ చేసి తీరుతుందని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. తమ అధినేత జగన్ ఎప్పుడూ ఎన్నికల బరి నుంచి తప్పించుకునే నాయకుడు కాదని - మిగతా3లో

## ఇచ్ఛాపురం ఇక 'గేట్‌వే ఆఫ్ ఏపీ'

- అభివృద్ధిపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కీలక ప్రకటన
- ఇచ్ఛాపురాన్ని తీర్చిదిద్దుతామన్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు
- సమీపంలోని ములపేట పోర్టుకు అనుబంధంగా పరిశ్రమల ఏర్పాటుకు కృషి
- ఇచ్ఛాపురం, పలాస ప్రాంతాల్లో రోడ్లు, ఆర్వోబీల నిర్మాణంతో మౌలిక సదుపాయాల కల్పన
- ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను కూడా వేగవంతం చేస్తామని హామీ



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ప్రవేశ ద్వారంగా (గేట్‌వే ఆఫ్ ఆంధ్రప్రదేశ్) పేరొందిన శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం ప్రాంతాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై మాట్లాడుతూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. సమీపంలోని ములపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు నిర్మాణం వేగంగా సాగుతున్న నేపథ్యంలో, దానికి అనుబంధంగా ఇచ్ఛాపురం ప్రాంతంలో పారిశ్రామిక ప్రగతికి బాటలు వేస్తామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. పోర్టు ఆధారిత పరిశ్రమలను ఈ ప్రాంతానికి తీసుకురావడం ద్వారా స్థానిక - మిగతా3లో

## కేఆర్ఎంబీ ఆదేశాలు తెలంగాణకు గొడ్డలిపెట్టు..



- ఏపీ నీటి దోపిడీకి రేవంత్ సర్కార్ సహకారం: కేటీఆర్ ధ్వజం
- శ్రీశైలం ప్రాజెక్టు నుంచి విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేయాలని కేఆర్ఎంబీ ఆదేశాలు
- తెలంగాణ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు అన్న కేటీఆర్
- శ్రీశైలం, సాగర్ రిజర్వాయర్లను ఏపీకి రేవంత్ ధారాదత్తం చేస్తున్నారని విమర్శ

## ఇక రాజకీయాల నుంచి తప్పుకుంటా..



- వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను: అయ్యన్నపాత్రుడు
- వయసు పైబడటం వల్ల విశ్రాంతి తీసుకోవాలనుకుంటున్నానని వెల్లడి
- ఈ మూడేళ్ల కాలంలో తన నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తానన్న అయ్యన్న

## ఢిల్లీ పర్యటనలో విస్తరణపై చర్చ జరగలేదు



- విస్తరణ ఎప్పుడు చేయాలనేది సీఎం నిర్ణయమన్న మహేశ్
- కేబినెట్ విస్తరణపై మహేశ్‌కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు
- కొండా సురేఖ బర్తరఫ్ ఏఐసీసీ నిర్ణయమని స్పష్టీకరణ
- కేబినెట్ విస్తరణకు హైకమాండ్ నుంచి సమాచారం లేదు

**హైదారాబాద్**

కొండా సురేఖను మంత్రి వర్గం నుంచి తప్పించిన నేపథ్యంలో తెలంగాణ కేబినెట్ విస్తరణపై జోరుగా చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇవాళ మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడిన ఆయన.. ప్రస్తుతం కేబినెట్ విస్తరణపై ఎలాంటి చర్చ జరగలేదని స్పష్టం చేశారు. ఇటీవల తాను ఢిల్లీ వెళ్లినప్పుడు మంత్రివర్గ విస్తరణ అంశం ప్రస్తావనకు రాలేదన్నారు. కొండా సురేఖ, చిన్నారెడ్డికి సంబంధించిన అంశాలపైనే అధిష్ఠానంతో చర్చ జరిగిందని తెలిపారు. కొండా సురేఖను మంత్రి వర్గం నుంచి తప్పించడం పూర్తిగా ఏఐసీసీ నిర్ణయమని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. ఆమెపై చర్యలు తీసుకోకుండా ఆపేందుకు ప్రయత్నించినా.. ఏఐసీసీ ఈ విషయంలో సీరియస్‌గా ఉండటంతో నిర్ణయం - మిగతా3లో

## కేసీఆర్‌కు పట్టిన గతే రేవంత్‌కూ పడుతుంది



- 22ఏ నిషేధిత భూముల జాబితాపై రాంచందర్ రావు విమర్శలు
- ధరణి పేరుతో ప్రజలను పీడించిన కేసీఆర్ ప్రభుత్వం ఓటమిపాలైందని ఆరోపణ
- రేవంత్ కూడా అదే బాటలో పయనిస్తూ తన గోతిని తానే తవ్వుకుంటున్నారని వ్యాఖ్య

## విద్యాశాఖలో కీలక మార్పులు

- టీచర్ల సమస్యలపై సీఎం రేవంత్ హామీ
- పెండింగ్ టీచర్ల పదోన్నతులు పూర్తి చేశామన్న రేవంత్
- బదిలీలపై జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామన్న సీఎం
- రెండేళ్లలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ
- సాంకేతిక విద్యకు ప్రభుత్వ సహకారం ఉంటుందన్న రేవంత్
- పాలిటెక్నిక్ విధానంలో మార్పులు లేవని స్పష్టీకరణ



**హైదారాబాద్**

విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతులను పూర్తి చేశామని చెప్పారు. టీచర్ల బదిలీల విషయంలోనూ ప్రభుత్వం ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తోందన్నారు. కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. తల్లిదండ్రులతో సమానంగా పిల్లల భవిష్యత్తుకు పునాది వేసేది ఉపాధ్యాయులేనని రేవంత్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెండేళ్ల సమయం ఇస్తే సమస్యలను పరిష్కరించి చూపిస్తానన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని సీఎం చెప్పారు. సాంకేతిక విద్యకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విద్యావిధానంలో ఎలాంటి మార్పులు చేయడం లేదని స్పష్టం చేశారు. విద్యాశాఖ కమిషన్ ద్వారా అనేక సమస్యలను - మిగతా3లో

శనివారం 5 సెప్టెంబర్ 2026

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

## సమాజ నిర్మాణంలో... గురువులదే గురుతర బాధ్యత..!!

......ఉపాధ్యాయులకు సమాజంలో సముచిత గౌరవం కల్పించాం.

.....బాబు,నారా లోకేష్ నేతృత్వంలో ఉపాధ్యాయ వ్యవస్థకు కొత్త గుర్తింపు.

....అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్.

.....సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనది.

....ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ.


....పదవ తరగతిలో మరిన్ని మంచి ఫలితాలు సాధించాలి.

.... జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

.....నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.




# ఢిల్లీ నేతకు... గల్లీలో "లక్కీ" స్వాగతం!





......నేషనల్ లీడర్ కు... పూలాభిషేక స్వాగతం.

బిజెపిలో జాతీయ పార్టీ విభాగాల సహా సమన్వయకర్త గా... సొంతూరికి విష్ణువర్ధన్ రెడ్డి రాక.

గోరంట్ల మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో.. ఘనస్వాతం పలికిన కూటమినేతలు.

విష్ణువర్ధన్ రెడ్డి తో పాటు బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ లకు గజమాలతో సన్మానించిన ... మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ.

విష్ణును పూలమాలలతో సన్మానించిన....టిడిపి సుధాకర్ రెడ్డి, నిమ్మల శ్రీధర్, జనసేన సంతోష్, సురేష్.

బిజెపి కష్టపడే కార్యకర్తను... గల్లి నుంచి ఢిల్లీ దాకా తీసుకెళ్తుంది.

**గోరంట్ల సెప్టెంబర్ 5 సీమ వార్త సాయంత్రం.**

భారతీయ జనతా పార్టీ జాతీయ పార్టీ కమిటీల ఎంపిక లో కదిరికి చెందిన సీనియర్ బిజెపి యువ నేత విష్ణువర్ధన్ రెడ్డికి అధిష్టానం ప్రాధాన్యత ఇస్తూ జాతీయ కమిటీలో పార్టీల విభాగంలో సహా సమన్వయకర్త గా నియమించిన నేపథ్యంలో మొదటిసారిగా ఢిల్లీ నుంచి విష్ణువర్ధన్ రెడ్డి స్వగ్రామానికి వచ్చారు. ఈ నేపథ్యంలో మార్గమధ్యంలోని గోరంట్ల పట్టణం లో మండల బిజెపి శాఖ అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ అధ్వర్యంలో విష్ణువర్ధన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ వద్దకు - మిగతా3లో







## ఉపాధ్యాయ దినోత్సవ వేళ.....పండుగలా
# సాగిన 'విద్యాచక్రం' సైకిళ్ల పంపిణీ.

--విద్యార్థుల కష్టాలను చూసి చలించిపోయా.. అందుకే ప్రేమతో సైకిళ్ల కానుక

--కుందుర్పి బ్రాంచ్ కెనాల్‌తో 114 చెరువులకు సాగునీరు.. బీటీపీని పూర్తి చేసి కళ్యాణదుర్గం ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తాం

--రూ.179 కోట్లతో ఇంటింటికీ కుళాయి పథకం ప్రారంభించాం --రైతులకు లోఓల్టేజీ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటాం:

--ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు వెల్లడి

**కళ్యాణదుర్గం, సెప్టెంబరు 5 సీమవార్త సాయంకాలం:** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పండుగ వాతావరణాన్ని తలపించాయి. కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ఒంటిమిద్ది గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన 'అమిలినేని విద్యాచక్రం' పథకం కింద విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరై సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు.




కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, టీడీపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు పుస్తకాల బ్యాగులు భుజాన వేసుకుని కిలోమీటర్ల కొద్దీ నడిచి పాఠశాలలకు వెళ్లడం తనను ఎంతగానో కలచివేసిందన్నారు. ముఖ్యంగా 9, 10 తరగతులతో పాటు ఇంటర్ చదువుతున్న విద్యార్థులు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి వారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో 'విద్యాచక్రం' కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఎస్సార్సీ సంస్థ సహకారంతో రూ.5 కోట్ల వ్యయంతో నియోజకవర్గంలోని విద్యార్థులకు మొత్తం 7,300 సైకిళ్లను అందిస్తున్నామని చెప్పారు. ఈ సైకిళ్ల పంపిణీ వెనుక ఎస్సార్సీ సంస్థతో పాటు అందులో పనిచేస్తున్న సుమారు 7,000 మంది సిబ్బంది కృషి ఉందన్నారు. విద్యార్థుల చదువుకు ఇది చిన్న సహాయం కాదని, వారి ప్రయాణ కష్టాలను తగ్గించి విద్యాభ్యాసానికి మరింత ప్రోత్సాహం అందించడమే లక్ష్యమన్నారు. గత ప్రభుత్వంలో 'అమ్మవడి' పేరుతో కొంతమందికే ప్రయోజనం కల్పించారని, కూటమి ప్రభుత్వం మాత్రం 'తల్లికి వందనం' ద్వారా అర్హులైన విద్యార్థులందరికీ అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల్లోని పిల్లలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు దూరం కాకుండా ప్రభుత్వం అనేక సంక్షేమ, విద్యా కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. పాఠశాలలు దేవాలయాల వంటి పవిత్ర ప్రదేశాలని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యాలయాల్లో అసాంఘిక కార్యకలాపాలకు ఎలాంటి అవకాశం ఇవ్వబోమని ఎమ్మెల్యే హెచ్చరించారు. పాఠశాలల పరిసరాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తామని స్పష్టం చేశారు. హానిమిరెడ్డిపల్లి వద్ద రైతులు ఎదుర్కొంటున్న లోఓల్టేజీ సమస్యపై ఎమ్మెల్యే స్పందిస్తూ.. అనంతపురం నుంచి వస్తున్న సమయంలో రైతులు రోడ్డుపై ఆందోళన చేస్తున్న విషయాన్ని గమనించి అక్కడే ఆగి వారి సమస్యను తెలుసు కున్నానన్నారు. ఆ సమయంలో వైసీపీ ఇన్‌చార్జి కూడా రైతులతో కలిసి ధర్నాలో ఉన్నప్పటికీ, రాజకీయాలకు అతీతంగా రైతుల సమస్య పరిష్కారమే లక్ష్యంగా సంబంధిత అధికారులతో- మిగతా3లో

# దేశంలో బాలల రక్షణకై.. సమతా సంస్థ సాయం..!!

....బాల్యవివాహాల నివారణలో... ఉపాధ్యాయుల పాత్ర కీలకం.

విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుడి మార్చగలడు.

బాల్యవివాహాలపై గోరంట్ల బాలికల హైస్కూల్లో అవగాహన.

దేశంలో 732 జిల్లాల్లో బాలల రక్షణకై... పనిచేస్తున్న సమతా సంస్థ

సమతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమాలు...పాల్గొన్న ఎంఈఓ గోపాల్.



**గోరంట్ల సెప్టెంబరు 05 సీమ వార్త సాయంత్రం.**

జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ సహకారంతో సమత రూరల్ ఎడ్యుకేషన్ అండ్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గోరంట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సమతా స్వచ్ఛంద సంస్థ సిబ్బంది మండల విద్యాశాఖ అధికారికి మరియు పాఠశాల అధ్యాపకులను శాలువాలతో సత్కరించడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారి గోపాల్ ముఖ్యఅతిథిగా విచ్చేసిన హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి గోపాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత గురించి ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దుతున్న విధానాల గురించి, ఉపాధ్యాయుల అకుంఠిత దీక్ష, సహనం, అంకితభావంతో పనిచేస్తున్న విధానం గురించి తెలియజేసి భవిష్యత్తులో క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా వృత్తికి న్యాయం చేయాలని తెలిపారు. అదేవిధంగా బాల్య వివాహాల నివారణలో ఉపాధ్యాయుల పాత్ర గణనీయంగా ఉండాలని తెలిపారు. - మిగతా3లో

సీమ వార్త సాయంకాలం

శనివారం
5 సెప్టెంబర్ 2026

# దేశంలో బాలల రక్షణకై.. సమతా సంస్థ సాయం..!!






-మొదటిపేజీ తరువాయి

సమత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ సహకారంతో సమత స్వచ్ఛంద సంస్థ శ్రీ సత్యసాయి మరియు అన్నమయ్య జిల్లాలలో బాల్యవివాహాలు,బాల కార్మికులు, బాలల అక్రమ రవాణా మరియు బాలలపై జరిగే అత్యాచారాల నివారణ కోసం ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి పనిచేయడం జరుగుతున్నదని తెలిపారు. సమత స్వచ్ఛంద సంస్థ బాల్య వివాహాల నివారణ కోసం సత్యసాయి జిల్లాలో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేయడం జరుగుతున్నదని తెలిపారు. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ అధ్యక్షుడు భువన్ రిభు యునైటెడ్ నేషన్స్ అసెంబ్లీలో బాల్య వివాహాల నివారణ దినోత్సవం ప్రత్యేకంగా ఉండాలి అని ప్రతిపాదించడం జరిగింది. నిన్నటి రోజున ఆ ప్రతిపాదనను యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీలో ప్రపంచ దేశాల ప్రతినిధుల సమక్షంలో చర్చించి నవంబర్ 27వ తారీఖున బాల్యవివాహాల వ్యతిరేక దినోత్సవం గా ప్రకటించడం జరిగింది. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ భారత దేశ వ్యాప్తంగా 782 జిల్లాలలో బాలల రక్షణ కోసం పనిచేస్తున్నదని తెలిపారు. సమత స్వచ్ఛంద సంస్థ జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ బాల్య వివాహాల నివారణలో ఉపాధ్యాయులు ప్రముఖ పాత్ర పోషించాలని తెలిపారు. ఒక ఉపాధ్యాయుడు ఒక విద్యార్థి భవిష్యత్తును మార్చగలడు. అదే ఉపాధ్యాయుడు ఒక బాల్య వివాహాన్ని అడ్డుకోవడం ద్వారా ఒక జీవితాన్ని కాపాడగలడు అని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు బాల్యవివాహాల పట్ల కలిగే ఆరోగ్య, విద్యా, ఆర్థిక మరియు సామాజిక నష్టాలను వివరించాలి. భారతదేశంలో బాలికకు 18 సంవత్సరాలు బాలుడికి 21 సంవత్సరాలు నిండకముందే వివాహం చేయడం చట్ట విరుద్ధమని విద్యార్థులకు తెలియజేయాలి. ముఖ్యంగా బాలికలు అకస్మాత్తుగా పాఠశాలకు రావడం మానేస్తే దానికి కారణాలు తెలుసుకోవాలి. వివాహం కోసం చదువు మాన్పిస్తున్నారా అనే కోణంలో సున్నితంగా పరిశీలించాలి అని తెలిపారు. విద్యార్థి లేదా విద్యార్థిని వివాహం గురించి మాట్లాడడం, కుటుంబం చదవు ఆపించడం, అకస్మాత్తుగా స్కూలుకు రావడం మానేయడం వంటి సంకేతాలను ఉపాధ్యాయులు గమనించాలి. తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు పిల్లల గురించి ఆరా తీస్తుండాలి. బాల్య వివాహం వల్ల పిల్లల భవిష్యత్తు ఎలా ప్రభావితం అవుతుందో, ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయో తల్లిదండ్రులకు వివరించి, పిల్లల చదువును కొనసాగించేందుకు ప్రోత్సహించాలి అని తెలిపారు. బాల్య వివాహం ప్రమాదంలో ఉన్న విద్యార్థినిల విషయాన్ని అందరి ముందు చర్చించకుండా పిల్లల గౌరవం మరియు గోప్యతను కాపాడుతూ వ్యవహరించాలి. బాల్య వివాహం జరగబోతున్న విషయం తెలిసినప్పుడు ఉపాధ్యాయులు స్వయంగా సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించకుండా, సంబంధిత బాల్య వివాహ నిషేధ అధికారులకు మరియు చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ వారి 112 నెంబర్ కు లేదా ఇతర అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. విద్యార్థులు తమకు సమస్య ఎదురైనప్పుడు భయపడకుండా ఉపాధ్యాయులతో చెప్పగలిగే స్నేహపూర్వక వాతావరణాన్ని పాఠశాలలో ఏర్పాటు చేయాలని తెలిపారు. అదేవిధంగా బాల్య వివాహాల నివారణ కోసం తల్లిదండ్రులు, గ్రామ /వార్డు సచివాలయ సిబ్బంది, అంగనవాడి, ఆశా కార్యకర్తలు, పోలీసులు, బాలల రక్షణ కమిటీలు మరియు వ్యవస్థలతో సమన్వయం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు కవిత బాలల రక్షణ కోసం బాలికల రక్షణ కోసం అన్ని విధాలుగా చర్యలు చేపడతామని మా పాఠశాలలో ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా చూసుకుంటూ మా విద్యార్థులతో గ్రామస్థాయిలో అవగాహన కల్పిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సమత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కళావతి, బాబ్జాన్ మరియు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఢిల్లీ నేతకు... గల్లీలో "లక్ష్మీ" స్వాగతం..!!





-మొదటిపేజీ తరువాయి

రాగానే పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి విష్ణువర్ధన్ రెడ్డి తో పాటు పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ కు మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ గజమాలతో సన్మానించారు. అనంతరం బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**టిడిపి నేతల సత్కారం...**

భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డిని గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఇందులో భాగంగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు నిమ్మల శ్రీధర్, డీలర్ అజంతుల్లా, పసుపులేటి శ్రీనివాసులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మీపతి, రోహిత్, సుబహన్,విక్రమ్ లు గజమాలతో సన్మానించారు.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో సత్కారం ...

జాతీయస్థాయిలో బిజెపిలో పదవి పొందిన విష్ణువర్ధన్ రెడ్డిని గోరంట్ల పట్టణంలోని బస్టాండ్ వద్ద మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, జిల్లా కార్యదర్శి సురేష్ నేతృతంలో ఘనంగా సత్కరించారు. ఇందులో జిల్లా నాయకులు చిలమత్తూరీ వెంకటేష్, చౌడేశ్వరి కాలనీ శ్రీనివాసులు, శ్రీరాములు, గాజుల రమేష్ తదితరులు పూల మాలలు చాలువాలతో ఘనంగా సత్కరించారు. భారతీయ జనతా పార్టీలో కష్టపడే కార్యకర్త గల్లీలో ఉన్న అధిష్టానం గుర్తించి ఢిల్లీ స్థాయికి చేరుతుందని అందుకు నిదర్శనమే నాలాంటి కార్యకర్తని విష్ణువర్ధన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు , సింగిల్ విండో డైరెక్టర్ పూల గంగాధర్,కొర్రు ఆంజనేయులు, తుకారాం, వెంకటాచలం, శంకర, శంకర్ రెడ్డి, నాగరాజు యాదవ్,ముంతాజమ్మ, హరీష్, కాటేపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవ వేళ.....పండుగలా సాగిన 'విద్యాచక్రం' సైకిళ్ల పంపిణీ.






-మొదటిపేజీ తరువాయి

మాట్లాడినట్లు తెలిపారు. వెంటనే విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఫోన్ చేసి సమస్యను వారం రోజుల్లో పరిష్కరించాలని, రైతులకు లోఓల్టేజీ సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు చెప్పారు. సమస్యపై వెంటనే స్పందించి పరిష్కారానికి హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుకు రావడాన్ని రాష్ట్రవ్యాప్తంగా పలువురు అభినందించడం సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో అవసరమైన విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణం పూర్తికాకపోవడం వల్లే కొన్ని ప్రాంతాల్లో లోఓల్టేజీ సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఇప్పటికే కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని, సీఎండీతో మాట్లాడి వాటిని మంజూరు చేయించి పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కళ్యాణదుర్గం ప్రాంత రైతుల చిరకాల స్వప్నమైన బీటీపీ ప్రాజెక్టును పూర్తి చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తూ 2028 నాటికి ప్రాజెక్టులను పూర్తి చేసే లక్ష్యంతో ఇరిగేషన్ క్యాలెండర్‌ను ప్రకటించారని పేర్కొన్నారు. కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా 114 చెరువులకు సాగునీరు అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. బీటీపీకి నీరు అందించే భగీరథుడిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలుస్తారని అన్నారు. మహిళలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా రూ.179 కోట్లతో ఇంటింటికీ కుళాయి పథకాన్ని ప్రారంభించామని ఎమ్మెల్యే తెలిపారు. పథకం పూర్తయితే ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా నీటిని అందించి గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకువచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో దాదాపు 3 వేల కిలోమీటర్ల మేర రహదారుల అభివృద్ధి అవసరముందని తెలిపారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సహకారంతో ఒక్కో రహదారికి నిధులు మంజూరు చేయిస్తూ పనులు చేపడుతున్నామని, నియోజకవర్గంలోని అన్ని రహదారులను అభివృద్ధి చేసేందుకు సమయం పట్టినా దశలవారీగా పూర్తి చేస్తామని చెప్పారు. కష్టపడి చదివి డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన వారిని అవమానించే విధంగా వ్యవహరించడం సరికాదని ఎమ్మెల్యే అన్నారు. ఉపాధ్యాయ వృత్తి సమాజ నిర్మాణానికి పునాది వంటిదని, ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి, ఉపాధ్యాయుల గౌరవానికి, రైతుల సంక్షేమానికి, నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## ఎన్నికల నియమావళి పై అఖిలపక్షం నాయకులతో సమావేశం



**మడకశిర సెప్టెంబర్ 5 సీమ వార్త సాయంకాలం** పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో శనివారం ఎన్నికల అధికారి విజయకుమారి ఎన్నికల నియమాలు పై అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి విజయ కుమారి మాట్లాడుతూ ఎన్నికల అధికారి నిబంధన ప్రకారం ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని దానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎన్నికల అధికారి రామకృష్ణ, టిడిపి టిఎన్ఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షుడు కోతలగుట్ట లోకేష్, వైకాపా కన్వీనర్ కళ్ళు మరి శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ బాబు, రంగే గౌడ్, మల్లికార్జున, సికిందర్ తదితరులు పాల్గొన్నారు

## రైతులకు రాజముద్రతో కూడిన పాసుపుస్తకం పంపిణీ

**ఎమ్మెల్యే ను సన్మానించిన నాయకులు కూటమి ప్రభుత్వంలోనే రైతులకు పెద్దపీట**



**మడకశిర సెప్టెంబర్ 5 సీమ వార్త సాయంకాలం** ఎన్టీఆర్ జిల్లా. తిరువూరు నియోజకవర్గము ఏ కొండూరు మండలం రేపూడి గ్రామపంచాయతీలో ఏ కొండూరు మండల ఎమ్మార్వో , తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ రావు సమక్షంలో రైతులకు రాజ్యముద్రతో కూడిన పట్టాదారు పుస్తకాలు శనివారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఏ కొండూరు మాజీ మండల అధ్యక్షులు గడ్డి కృష్ణారెడ్డి, ఏపీ మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మునియా, ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి తరిగొప్పల హుస్సేన్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మలమంటి ఏలి బాబు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి డేవిడ్ రాజు, గోపాలపురం బాజీ, ఖమ్మంపాడు కృష్ణ, మద్దిరెడ్డి నారాయణరెడ్డి, రేగళ్ల జైపాల్ రెడ్డి, మద్ది రెడ్డి వెంకటరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, (చందు) మోదుగుల అంకిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామంలోని రైతులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవనీయులు ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించడం జరిగినది.. రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకం వచ్చినందుకు రైతులు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపి సంతోషం వ్యక్తం చేశారు.

## రాజముద్రతో కూడిన పాసు పుస్తకాన్ని ప్రతి రైతుకు అందజేస్తాం.

**ఆర్డీవో నాగప్రసన్నలక్ష్మి**



**మడకశిర సెప్టెంబర్ 5 సీమ వార్త సాయంకాలం** రాజముద్రతో కూడిన పాసుపుస్తకాన్ని ప్రతి రైతుకు అందజేస్తామని ఆర్డిఓ నాగప్రసన్నలక్ష్మి తెలిపారు. శనివారం మండల పరిధిలోని ఆమిదాల గురించి గ్రామంలో రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన ఆర్డీవో నాగ ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాజముద్ర తో కూడిన పాసుపుస్తకాన్ని అందజేస్తామన్నారు. ప్రస్తుతం 1272 మంది రైతులకు పాసుపుస్తకాలు అందజేస్తున్నామని మిగిలిన రైతుల కూడా ఎలాంటి ఇబ్బందులు పడకుండా పాసుపుస్తకాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పూజారి ముకుంద, వీఆర్వో రంగనాథ్ గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు.

**పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు సన్మానం .**



**ధర్మవరం సెప్టెంబర్ 05, సాయంకాలం సీమ వార్త:** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులకు లయోలా పాఠశాలలో సన్మాన కార్యక్రమం జరిగింది. సన్మాన గ్రహీతలు. బి రామకృష్ణ కొత్తపేట బాయ్స్ హై స్కూల్ ఇంగ్లీష్ అసిస్టెంట్ . చంద్రశేఖర్ గౌడ్ రిటైర్డ్ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం కామిరెడ్డిపల్లి అప్ప స్వామి ఎస్ జి టీచర్ నాగప్ప మున్సిపల్ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం ధర్మవరం. విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ కలిసి సన్మానము చేయడం జరిగినది. సన్మాన కార్యక్రమం అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ఉపాధ్యాయుడు మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తాడని ప్రధానమంత్రి అయినా, ముఖ్యమంత్రి అయినా, కలెక్టర్ అయిన ఐపీఎస్ ఆఫీసర్ అయినా, అందరూ ఉపాధ్యాయుని దగ్గర చదువు నేర్చుకున్న వారే కాబట్టి ఉపాధ్యాయుడు ఎంతోమంది మేధావులను సమాజానికి ఇచ్చినవారని, దేశ భద్రతకు దేశాభివృద్ధికి దేశ సంపదకు ఉపాధ్యాయులు కూడా కారణమని, మీరు బావి భారత పౌరులు కావున చక్కగా చదువుకొని దేశ భవిష్యత్తుకు పాటుపడాలని కోరుకుంటున్నామని తెలిపారు.

## వైభవంగా ఆంజనేయస్వామి జ్యోతుల ఉత్సవం



**మడకశిర సెప్టెంబర్ 5 సీమ వార్త సాయంకాలం** మండల పరిధిలోని జాడ్రపల్లి కావలి కొండ ఆంజనేయస్వామి జ్యోతుల ఉత్సవం శనివారం గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీ రాజ్ రాష్ట్ర కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి పాల్గొని ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులతో కలిసి జ్యోతుల ఉత్సవంలో పాల్గొన్న ఆయన, స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భక్తులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెయిన్బో పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**ఆకట్టుకున్న చిన్నారుల వేషాదరణ**



**ఓబులదేవలచెరువు (ఆగస్టు6)సీమవార్త సాయంత్రం:** ఓడి చెరువు రెయిన్బో పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు, ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.చైర్మన్ జయసింహరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో పలువురు చిన్నారులు శ్రీకృష్ణుని వేషధారణ, సర్వేపల్లి రాధాకృష్ణ వేషధారణ ఆకట్టుకుంది.అలాగే చిన్నారుల సాంప్రదాయ వేషధారణ తో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో నిండిపోయింది. అనంతరం విద్యార్థులు గురువుల గొప్పతనాన్ని చాటే పాటలు,శ్రీకృష్ణుని జన్మకు సంబంధించిన భక్తి గీతాలతో చేసిన నృత్య ప్రదర్శనలు చూపరులను అబ్బురపరిచాయి. దీంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అలరించాయి. అలాగే విశ్రాంత ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా స్థానిక రెయిన్బో పాఠశాల కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు జయసింహారెడ్డి ఘనంగా సన్మానించారు. అనంతరం విశ్రాంత ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ....శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టతను, శ్రీకృష్ణుని జీవితంలో విలువలను అలాగే ఉపాధ్యాయుల గొప్పతనాన్ని,సమాజ నిర్మాణంలో గురువుల పాత్రను విద్యార్థులకు సందేశించారు. విద్యార్థులు గురువుల బోధనలను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సీమ వార్త సాయంకాలం
శనివారం
5 సెప్టెంబర్ 2026

# జాతీయ వినియోగదారుల సదస్సుకు... పల్లెకు ఆహ్వానం

**.....పోస్టర్ విడుదల చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.లి**

**.....సదస్సు విజయవంతానికి సహకరించాలని వినియోగదారుల ఫోరం సభ్యులు విజ్ఞప్తి**




**పుట్టపర్తి, సెప్టెంబర్: 5 సీమ వార్త సాయంత్రం.** పుట్టపర్తి కేంద్రంగా సెప్టెంబర్ 12, 13 తేదీలలో సాయి ఆరామం, గణేష్ సర్కిల్ వద్ద నిర్వహించనున్న 16వ జాతీయ వినియోగదారుల సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై సదస్సును విజయవంతం చేయాలని స్థానిక మాజీ మంత్రివర్యులు డా. పల్లె రఘునాథ్ రెడ్డిని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య చైర్మన్ జి. సురేష్ కుమార్ ఆహ్వానించారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి డా. పల్లె రఘునాథ్ రెడ్డి ని కలిసి జాతీయ వినియోగదారుల సదస్సు నిర్వహణకు సంబంధించిన వివరాలను తెలియజేసి, అధికారికంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కన్స్యూమర్ కోఆర్డినేషన్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ జాతీయ సదస్సుకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వినియోగదారుల సంఘాల ప్రతినిధులు, రాష్ట్రవ్యాప్తంగా వినియోగదారుల సంఘాల నాయకులు, సభ్యులు, ప్రభుత్వ అధికారులు పెద్ద సంఖ్యలో హాజరు కానున్నారని వినియోగదారుల చైర్మెన్ సురేష్ తెలిపారు.వినియోగదారుల హక్కుల పరిరక్షణ, వినియోగదారుల సమస్యలు, ఆహార భద్రత, నాణ్యతా ప్రమాణాలు, వినియోగదారుల చట్టాలపై అవగాహన వంటి పలు ముఖ్యమైన అంశాలపై జాతీయ స్థాయిలో చర్చలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

పుట్టపర్తిలో నిర్వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక జాతీయ సదస్సుకు మాజీ మంత్రి డా. పల్లె రఘునాథ్ రెడ్డి గారు హాజరై తమ విలువైన సందేశాన్ని అందించడంతో పాటు, సదస్సు విజయవంతానికి తగిన సహాయ సహకారాలు అందించాలని కోరినట్లు సురేష్ కుమార్ తెలిపారు.అనంతరం 16వ జాతీయ వినియోగదారుల సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించి, జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ సదస్సుకు ప్రజలు, వినియోగదారుల సంఘాలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకరించాలని కోరారు.పుట్టపర్తి వేదికగా నిర్వహిస్తున్న ఈ జాతీయ సదస్సు ద్వారా శ్రీ సత్య సాయి జిల్లాకు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు, వినియోగదారుల హక్కుల పరిరక్షణకు మరింత బలమైన వేదిక ఏర్పడుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ రాష్ట్ర మరియు జిల్లా వినియోగదారుల సంఘాల ప్రతినిధులు, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు, జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యులు, స్థానిక వినియోగదారుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక యువకుడు మడకశిరలో అనుమానస్పద మృతి..





**మడకశిర సెప్టెంబర్ 5 సీమ వార్త సాయంకాలం** కర్ణాటక ప్రాంతం నల్లిగానపల్లి గ్రామానికి చెందిన యువకుడు చిరంజీవి (28) మడకశిర మండలం అటవీ ప్రాంతం లో చిరంజీవి మృతదేహం దొరికినట్లు తెలిసింది.యువకుడి మృతి పట్ల పలు అనుమానాలు వారి బంధువులు వ్యక్తం చేస్తున్నారు.. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియల్సి ఉంది..

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు:



**మడకశిర సెప్టెంబర్ 5 సీమ వార్త సాయంకాలం** మండల పరిధిలోని టి డి పల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా, అధ్యాపకునిగా, వైస్ ఛాన్సలర్ గా, ఛాన్స్ లర్ గా ,రాయబారిగా, తత్వవేత్తగా, ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా అంచలంచలుగా ఎదిగి తాను అధిరోహించిన ప్రతి పదవికి కీర్తి ప్రతిష్టలు తీసుకో రావడమే కాకుండా, భగవద్గీత ప్రాశస్త్యాన్ని భారత దేశ ప్రతిష్టను ఖండఖండాంతరాలకు వ్యాపింప చేసిన మహా మేధావి, భారత రత్న శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలను ఘనంగా విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణ అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉంది



**మడకశిర సెప్టెంబర్ 5 సీమ వార్త సాయంకాలం** సర్వేపల్లి రాధాకృష్ణ కడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉపాధ్యాయులు తెలిపారు. శనివారం పట్టణంలోని పెనుకొండ రోడ్డులోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగాఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు మండల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను నిర్వహించడం జరిగింది .ముందుగా ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. తనంతరం విద్యార్థులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొని ఉపాధ్యాయులను శాలువా పూలహారాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ గురించి తెలియజేశారు. భవిష్యత్తులో విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానానికి చేరుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కృష్ణదేవరాయ కాలేజీలో... ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.

**హాజరైన తహసిల్దార్ మధు నాయక్.**



**గోరంట్ల సెప్టెంబర్ 5 సీమ వార్త సాయంత్రం.** స్థానిక ఎస్పీవీఎం డిగ్రీ కళాశాల మరియు శ్రీ కృష్ణదేవరాయ జూనియర్ కళాశాలలు సంయుక్తంగా కళాశాల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భక్తవత్సలం అధ్యక్షతన, గోరంట్ల మండల తహసీల్దార్ మధు నాయక్ ముఖ్య అతిథిగా ఎన్ ఎస్ ఎస్ పి ఓ ల పర్యవేక్షణలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మధు నాయక్ ప్రసంగిస్తూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ని స్ఫూర్తి గా తీసుకుని క్రమశిక్షణతో విద్యనభ్యశించి ఉన్నత శిఖరాలను అందుకుని థమ తల్లిదండ్రులకు, గురువులకు, కళాశాలకు మంచి పేరు తీసుకుని రావాలని తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ మరియు వక్తలు ప్రసంగిస్తూ ఉపధ్యాయుడు గా ఉపరాష్ట్రపతిగా రాష్ట్రపతిగా దేశానికి వన్నె తెచ్చిన గొప్ప తాత్వవేత్త విద్యావేత్త, సంఘ సంస్కర్తగా దేశం పౌరులందరికీ ఆదర్శంగా స్ఫూర్తి ప్రధాతగా కొనియాడబడ్డాడు. విద్యార్థులు తమ వంతు భాద్యతను నిర్వర్తించి దేశానికి ఆదర్శ ప్రాయంగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్చొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అనాథల మధ్య...అన్నదాత జన్మదిన వేడుకలు.

**మాతృశ్రీ అనాధ ఆశ్రమంలో... సత్య సాయి భక్తుడు వెంకట శివారెడ్డి జన్మదిన వేడుకలు**

**అనాథల మధ్య కేక్ కటింగ్... ఆపై అన్నదానం... సేవే సంతృప్తి అన్న శివారెడ్డి.**

**పాల్గొన్న.. శ్రీ సత్య సాయి భజన మండలి జిల్లా కన్వీనర్ విజయలక్ష్మి.**








**గోరంట్ల సెప్టెంబర్ 5 సీమ వార్త సాయంత్రం.**ఎన్నో ఏళ్లుగా ఆకలితో ఉన్న అనాధలకు అన్నం పెడుతూ అన్నదాతగా పిలువబడే సమాజ సేవకుడు వెంకట శివారెడ్డి జన్మదిన వేడుకలు అనాధల మధ్య జరుపుకొని తన మానవత్వాన్ని అనాధలపై ఉన్న మమకారాన్ని చాటుకున్నారు. గోరంట్ల పట్టణంలోని సత్య సాయి సేవ సదన్ భజన మండలి నిర్వాహకులు విజయ వెంకట శివారెడ్డి తన జన్మదిన పురస్కరించుకుని అమడుగురు మండలంలోని గాజులపల్లి వద్ద గల మాతృశ్రీ అనాధ ఆశ్రమంలో తన జన్మదిన వేడుకలు జరుపుకోవడం విశేషం. ఈ సందర్భంగా శివారెడ్డి భార్య సత్య సాయి భజన మండలి జిల్లా కన్వీనర్ విజయలక్ష్మి, సభ్యులు సునీత, రత్నమ్మ తదితరులు ఆశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతి సమక్షంలో శివారెడ్డి జన్మదిన వేడుకలు కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆశ్రమంలోని అనాధలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాల్లో భాగంగా వారి చేతుల మీదుగానే వడ్డించి నారాయణ సేవ కార్యక్రమాలు చేపట్టారు.అనంతరం ఆశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతి జన్మదిన వేడుకలు జరుపుకున్న శివారెడ్డి, విజయలక్ష్మి దంపతులను పూలమాలలు చాలా వాళ్ళతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఎస్ఎటిఎస్ జూనియర్ కాలేజీలో... ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.

**అధ్యాపకులకు ఘన సత్కారము.**



**గోరంట్ల సెప్టెంబర్ 5 సీమ వార్త సాయంత్రం.** గొరింట్లలోని ఎస్ ఏ పి ఎస్ జూనియర్ కళాశాల మరియు ఏఎంకే డిగ్రీ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ తెంపుల లక్ష్మీనారాయణ ని కళాశాల లెక్చరర్లు, విద్యార్థుల బృందం కలసి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ప్రిన్సిపాల్ డా. సూర్యనారాయణ ని, సీనియర్ అధ్యాపకులు మూరురు రమేష్ ని, మంచాల రామాంజ నేయులుని, జి. రామకృష్ణ ని మరియు కళాశాల అధ్యాపక బృందాన్ని విద్యార్థులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కెంపుల లక్ష్మీనారాయణ , సూర్యనారాయణ , రమేష్ మరియు ఇతర లెక్చరర్లు ఉపాధ్యాయ దినోత్సవ విశిష్టతను విద్యార్థులకు కూలంకషంగా వివరించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు (స్వీట్స్) పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు జి. రామాంజనేయులు, జయప్రకాష్, టి. నరసింహప్ప తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో.... బూదిలి దేశాయ్ ఫ్యామిలీ.



**గోరంట్ల సెప్టెంబర్ 05 సీమ వార్త సాయంత్రం.** మండలంలోని బూదిలి గ్రామంలో శనివారం గ్రామానికి చెందిన కంసల ప్రసాద్ కుమారుడు ప్రశాంత్ వివాహ వేడుకలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దివంగత నేత బూదిలి నారాయణరెడ్డి వారసులు బూదిలి దేశాయి నాగిరెడ్డి మరియు ఆయన కుమారులు రాజశేఖర్ రెడ్డి తమ కుటుంబ సభ్యులతో వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## బాలికల రక్షణ, విద్యతోనే సమాజ అభివృద్ధి.

**.....పులేరు హై స్కూల్ లో ఘనంగా బేటీ బచావో -- బేటీ పడావో కార్యక్రమం**



**గోరంట్ల సెప్టెంబర్ 5 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల మండలం లోని పూలేరు జిల్లా పరిషత్ హై స్కూల్ బాలికల రక్షణ, విద్య, సాధికారత, సమాన అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో బేటీ బచావో -- బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాలికల పట్ల సమాజంలో ఉన్న వివక్షను తొలగించి, వారికి అబ్బాయిలతో సమానంగా విద్య, ఆరోగ్యం, భద్రత, అవకాశాలు కల్పించాల్సిన అవసరాన్ని కార్యక్రమంలో వివరించారు. ఈ సందర్భంగా బాలికలకు విద్య యొక్క ప్రాధాన్యత, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, బాలికల ఆరోగ్యం మరియు వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, సురక్షితమైన బాల్యం, హక్కులు, ఆత్మవిశ్వాసం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి బాలిక తన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఉన్నత విద్యను అభ్యసించి, తనకు నచ్చిన రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. బాలికలకు విద్య అందించడం ద్వారా వారు ఆర్థికంగా, సామాజికంగా స్వావలంబులుగా మారడమే కాకుండా, కుటుంబం మరియు సమాజ అభివృద్ధికి కూడా దోహదపడతారని తెలిపారు. అలాగే బాలికలపై జరిగే బాల్య వివాహాలు, బాల కార్మికత్వం, లైంగిక వేధింపులు, వివక్ష వంటి సమస్యలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. బాలికలకు ఏదైనా సమస్య ఎదురైతే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. “బాలికను కాపాడుదాం -- బాలికను చదివిద్దాం -- బాలికను ఎదగనిద్దాం” అనే సందేశాన్ని ప్రతి ఒక్కరికీ చేరేలా కార్యక్రమం నిర్వహించారు.

బాలికలు కూడా కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, బాలికల అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి అరుణ మాధురి , అంగన్వాడి కార్యకర్త శాంతమ్మ,సహాయకురాలు మంజుల పాల్గొన్నారు.

## మంచి సమాజం కోసం... ఓటు హక్కు పొందుదాం.

**గోరంట్ల లో...ఓటు నమోదుపై అవగాహన ర్యాలీ.**






**గోరంట్ల సెప్టెంబర్ 05 సీమ వార్త సాయంత్రం.** స్థానిక శ్రీ కృష్ణదేవరాయ జూనియర్ కళాశాల మరియు ఎస్పీ వీ ఎమ్ డిగ్రీ కళాశాలలు సంయుక్తంగా కళాశాల ప్రిన్సిపల్ భక్తవత్సలం, గోరంట్ల మండల తహసీల్దార్ మధు నాయక్ , ఎంపీడీఓ కమలా బాయి ల ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులచే ర్యాలీ కళాశాల నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ అనంతరం మానవహారం ఏర్పాటు చేసి విద్యార్థులచే 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని ఓటు హక్కు మన భాద్యత అని అలాగే మంచి సమాజం కోసం ఓటరుగా నమోదు చేసుకోవాల్సిన భాద్యత మనపై ఉందని కనుక మీ పరిధిలో ఉన్న 18 సంవత్సరాలు వయసు నిన్సిన వారందరికీ తెలియజేసి ఈ నెల 10వ తేదీ లోగా ఓటు నమోదు చేసుకునేలా అందరికీ తెలియజేసి ఓటు నమోదు చేసుకునేలా చూడాలని వక్తలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తో పాటు ఎంపీడీఓ , కళాశాలాల విద్యార్థులు, మండల కూటమి నాయకులు, భి ఎల్ ఓ లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881